


మన
# భానుపురి
ఇది సూర్యాపేట వార్తల ఉషాకిరణం

శనివారం 19 సెప్టెంబర్ 2026 | ఎడిటర్ :- బచ్చు పురుషోత్తం | పేజీలు :- 2




# మెగా జాబ్ మేళాకు అన్ని ఏర్పాట్లు







భానుపురి /కోదాడ

కోదాడ సీసీ రెడ్డి కాన్వెంట్‌లో లో నిర్వహించనున్న మెగా జాబ్ మేళా కు సంబంధించి ఏర్పాట్లను శు క్రవారం జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి తో కలిసి తనిఖీ చేశారు. ముందుగా కలెక్టర్ సంబంధిత స్టాల్స్ ను పరిశీలించి, జాబ్ మేళాకు హాజరయ్యే నిరుద్యోగ యువతకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని, అవసరమైతే రిజిస్ట్రేషన్ కౌంటర్లు ఎక్కువగా ఏర్పాటు చేయాలని, కంపెనీల ప్రతినిధులకు అవసరమైన సౌకర్యాలు అలాగే విఐపి, జాబ్ మేళా కు హాజరయ్యే వాహనాలు, అధికారుల వాహనాలకు పార్కింగ్, తాగునీరు, భద్రత, ట్రాఫిక్ నియంత్రణ తదితర అంశాల పై సూచనలు చేశారు. జాబు మేళాకు వచ్చే యువతకు వారి పక్కన వచ్చే తల్లిదండ్రులకు భోజన వసతుల లో పాటు మొబైల్ టాయిలెట్లు ఏర్పాటుచేసి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని, వర్షాలు పడే అవకాశాలు ఉన్నందువలన అవసరమైన చోట వాటర్ ప్రూఫ్ టెంట్లు వేయాలని, జాబ్ మేళాకు పెద్ద సంఖ్యలో యువత హాజర య్యే అవకాశం ఉన్నందున శాఖల వారీగా అధికారు లకు కేటాయించిన బాధ్యతలను సమన్వయంతో ఎక్కడ ఎలాంటి పొరపాట్లు లేకుండా బాధ్యతయుతంగా నిర్వహిం చాలని సూచిం చారు. అర్హత కలిగిన ప్రతి నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు అందేలా జాబ్ మేళాను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకోని జాబ్ మేళా ను విజయవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కోదాడ, హుజుర్నగర్ ఆర్డిఓ లు సూర్యనారాయణ, శ్రీనివా సులు, మున్సిపల్ కమిషనర్ రమాదేవి వివిధ శాఖలకు చెందిన అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




## హనుమాన్ నగర్ లో ఘనంగా అన్నప్రసాద కార్యక్రమం

భానుపురి /సూర్యాపేట టౌన్



పట్టణంలోని 6 వార్డు హనుమానగర్ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నప్రసాద కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి 6 వార్డు మున్సిపల్ కౌన్సిలర్ చిలుముల్ల సునీల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం భక్తులకు స్వయంగా అన్నప్రసాదాన్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... గణేష్ నవరాత్రి ఉత్సవాలు వార్డు ప్రజలందరి మధ్య ఆధ్యాత్మిక భావనను, ఐక్యతను పెంపొందిస్తాయని అన్నారు. ప్రతి ఏటా ఉత్సవ కమిటీ సభ్యులు ఎంతో నిష్ఠతో స్వామివారి పూజలు నిర్వహించడమే కాకుండా, ఇలాంటి బృహత్తరమైన అన్నదాన కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని కొనియాడారు. వినాయకుని ఆశీస్సులతో వార్డు ప్రజలందరూ ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆయన కోరుకున్నారు.

## సూర్యాపేట నెక్సా షోరూమ్ లో సరికొత్త బాలెనో ఆవిష్కరణ






భానుపురి /సూర్యాపేట టౌన్

సూర్యాపేటలోని నెక్సా పవన్ మోటార్స్ షోరూమ్ లో ది స్టన్నింగ్ న్యూ బాలెనో కారును జిల్లా కేంద్రంలోని హైటెక్ బస్టాండ్ సమీపంలో మాజీ తెలంగాణ టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి , ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి లు శుక్రవారం హాజరై ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జపాన్ కు సంబంధించిన కారును సంజయ్ గాంధీ ఆలోచన మేరకు సామాన్య మధ్యతరగతి ప్రజలకు అందుబా టులో ఉండేలా ఇండియాకు తీసుకురావడం అభినం దనీయమన్నారు. వినియోగదారులకు నాణ్య మైన సేవలు అందించాలని కోరారు. ఈ సందర్భంగా పవన్ మోటార్ గ్రూప్స్ మేనేజింగ్ డైరెక్టర్ కోమటిరెడ్డి చంద్ర పవన్ రెడ్డి మాట్లాడుతూ, "నెక్సా అంటేనే స్టైల్, టెక్నాలజీ, సోఫిస్టికేషన్. ఈ కొత్త బాలెనోలో అత్యాధు నిక ఫీచర్లు, ప్రీమియం డిజైన్, భద్రతా ప్రమాణాలు ఉన్నాయి. సూర్యాపేట వినియోగదారుల నుంచి అద్భుతమైన స్పందన వస్తుందని ఆశిస్తున్నా మని తెలిపారు. కొత్త బాలెనో డార్క్ బ్లూ షేడ్ లో ఆకర్షణీ యంగా ఉండి, చూపరులను ఎంతగానో ఆకట్టుకు ందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు గుడిపాటి నర్సయ్య, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు మొరిశెట్టి లక్షాది , మున్సిపల్ వైస్ చైర్మన్ షఫీ ఉల్లా, పవన్ మోటార్స్ గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ కోమటిరెడ్డి చంద్ర పవన్ రెడ్డి , కంపెనీ సిసివో కె, రవి రెడ్డి , విపి ఎమ్. రవీందర్, ఉమ్మడి నల్లగొండ పవన్ నెక్సా హెడ్ జానీ పాషా, ఉమ్మడి నల్లగొండ హెచ్‌ఆర్ సిహెచ్, సుధాకర్, సూర్యాపేట బ్రాంచ్ మేనేజర్ డి, నరేష్, కంపెనీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## బుల్లెట్ ట్రైన్ వచ్చే వరకు పోరాటం ఆగదు

-కౌన్సిలర్, డాక్టర్ ఊర రామ్మూర్తి

భానుపురి /సూర్యాపేట టౌన్



సూర్యాపేటకు బుల్లెట్ ట్రైన్ వచ్చే వరకు తమ పోరాటం ఆగదని కౌన్సిలర్, డాక్టర్ ఊర రామ్మూర్తి అన్నారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో బుల్లెట్ ట్రైన్ కోసం అఖిలపక్షాల ఆధ్వర్యంలో బంద్‌కు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూర్యాపేట మీదుగా బుల్లెట్ ట్రైన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ డిమాండ్ సాధించే వరకు ఉద్యమాలను మరింత ఉద్ధృతం చేస్తామని తెలిపారు. బుల్లెట్ ట్రైన్ కోసం చేపడుతున్న ప్రజా ఉద్యమానికి అన్ని వర్గాల ప్రజలు మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీధర్ బాబు, పత్తిపాక వేణుధర్, విద్యార్థి సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## సూర్యాపేట అభివృద్ధికి బుల్లెట్ ట్రైన్ ఎంతో అవసరం

భానుపురి/సూర్యాపేట టౌన్




సూర్యాపేట అభివృద్ధికి బుల్లెట్ ట్రైన్ ఎంతో అవసరమని కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు యమ ప్రభాకర్ అన్నారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో బుల్లెట్ ట్రైన్ కోసం అఖిలపక్షాల ఆధ్వర్యంలో చేపట్టిన బంద్ కార్యక్రమానికి మెడికల్ షాపుల నిర్వాహకులు పూర్తి మద్దతు ప్రకటించి బంద్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూర్యాపేట మీదుగా బుల్లెట్ ట్రైన్ ఏర్పాటు చేయడం వల్ల జిల్లాకు రవాణా సౌకర్యాలు మెరుగుపడటంతో పాటు వ్యాపార, పారిశ్రామిక రంగాల అభివృద్ధికి దోహదపడుతుందని అన్నారు. బుల్లెట్ ట్రైన్ కోసం చేపడుతున్న ప్రజా ఉద్యమానికి తమ సంఘం తరపున పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫార్మసిటికల్ డిస్ట్రిబ్యూటర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ముషం హరిప్రసాద్, కార్యదర్శి ఊట్కూరు సైదులు, కోశాధికారి చామకూరి లింగయ్య, సభ్యులు ఎం.డి రఫీ, పణి, జి వెంకన్న, కృష్ణ, సోమ ప్రవీణ్, రాము, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## పేద ఆర్యవైశ్యుల కొరకు శ్రీ వాసవి రక్షణ కవచం

భానుపురి /సూర్యాపేట టౌన్



శ్రీ వాసవి రక్షణ కవచం పేద ఆర్యవైశ్యులకు అండగా గా ఉంటుందని శ్రీ వాసవి రక్షణ కవచం నిర్వాహకులు బచ్చు పురుషోత్తం తెలిపారు. శుక్రవారం వారు మాట్లాడుతూ శ్రీ వాసవి రక్షణ కవచం ద్వారా ఆర్యవైశ్యుల నుండి ప్రతినెల 100 రూపాయలు వసూలు చేసి ప్రతినెల ఒక పేద ఆర్యవైశ్య కుటుంబానికి 10 వేల రూపాయల సహాయం చేస్తుందని తెలిపారు. ఇప్పటివరకు శ్రీ వాసవి రక్షణ కవచం లో స్వచ్ఛందంగా 170 మంది సభ్యులుగా భాగస్వామ్యం అయ్యారని తెలిపారు. సూర్యాపేటకు చెందిన నీలా రాజ్యలక్ష్మి ప్రమాదవశాత్తు గాయాలు కావడంతో తొంటి ఆపరేషన్ నిమిత్తం రూ.10 రూపాయలు ఆర్థిక సహకారం అందించినట్లు తెలిపారు. 500 మంది సభ్యులుగా చేర్చి ప్రతినెల 50 వేల రూపాయలు 5 గురు పేద ఆర్యవైశ్యులకు సహాయం అందించటమే ధ్యేయమన్నారు. అట్టడుగు వర్గాన ఉన్న ఆర్యవైశ్యులను సహాయం చేసేందుకు శ్రీ వాసవి రక్షణ కవచం లో ప్రతి ఒక్క ఆర్యవైశ్యుడు సభ్యులుగా చేరి సహకరించాలన్నారు. ఆసక్తి గలవారు సెల్: 9848022520 కు ఫోన్ పే చేయాలని తెలిపారు.

## బుల్లెట్ ట్రైన్ సాధనే లక్ష్యంగా ఉద్యమిద్దాం



భానుపురి /సూర్యాపేట ప్రతినిధి

సూర్యాపేటకు ముందుగా ప్రకటించిన బుల్లెట్ ట్రైన్ జాతీయ రహదారి 65 మీదుగా అలాట్మెంట్ చేసే వరకు ఉద్యమాన్ని ఉధృతం చేయాలని రాష్ట్ర పర్యాటక శాఖ మాజీ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి పిలుపునిచ్చారు. బుల్లెట్ ట్రైన్ సాధన అఖిలపక్ష పోరాట కమిటీ ఏర్పాటు చేసిన 36వ రోజు శుక్రవారం ఆత్మకూరు మండలం గట్టిగల్లు గ్రామానికి చెందిన గీత కార్మికులు దీక్షలో పాల్గొనగా దీక్షలు ప్రారంభించి ఆయన మాట్లాడారు. గత 60 రోజులుగా ఉద్యమం కొనసాగుతున్నప్పటికీ 36 రోజులుగా దీక్ష చేస్తున్న పాలకులు పట్టించుకోక విచారకరమన్నారు. బుల్లెట్ ట్రైన్ అలైన్మెంట్ మార్చుట లో పాలకుల నిర్లక్ష్యాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు. సూర్యాపేట ప్రజల చిరకాల ఆకాంక్ష బుల్లెట్ ట్రైన్ సాధించుకోవడం కొనసాగుతున్న ఉద్యమానికి సంపూర్ణ సహకారమిస్తూ బుల్లెట్ ట్రైన్ వచ్చే వరకు ఉద్యమ సాధనకు పాటుపడతామన్నారు. బుల్లెట్ ట్రైన్ ఉద్యమం మారుమూల ప్రాంతాల్లోని సామాన్య ప్రజలకు చేరిందని ఇక బుల్లెట్ ట్రైన్ ఇవ్వకపోతే సూర్యాపేట జిల్లా ప్రజలు వదిలే పరిస్థితి లేదని ఆయన అన్నారు. ఈ సందర్భంగా దీక్షలో కూర్చున్న గీత కార్మికులకు పులదండలు వేసి ఆహ్వానించారు. ఈ దీక్షలో గీత కార్మికులు మడ్డి వెంకన్న, గుండు లింగయ్య, భూపతి వెంకన్న, గుండు నారాయణ, పల్స వెంకన్న, అంజయ్య, గిలకత్తుల అంజయ్య, మట్టి చిన్న వెంకన్న, మడ్డి వెంకటనారాయణ, గుండు చిన్న లింగయ్య, లు తమ వృత్తి పరంగా మొకూ ముస్తాదులతో దీక్షకు కూర్చోవడం తో పలువురని ఆకర్షించాయి. ఈ కార్యక్రమం లో మాజీ మున్సిపల్ చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ, కన్వీనర్ ప్రొఫెసర్ ఆరుట్ల జానకి రెడ్డి,నిమ్మల శ్రీనివాస్, మల్లు నాగార్జున రెడ్డి, జర్నలిస్టు భూపతి రాములు, డేవిడ్ కుమార్, వెలుగు వనిత ,వేల్పుల వెంకన్న, చలమల నరసింహ, బొమ్మగాని శ్రీనివాస్, జహంగీర్, తదితరులు పాల్గొన్నారు.

## సూర్యాపేట మీదుగా బుల్లెట్ ట్రైన్ వేయాలని న్యాయవాదులు భారీ ర్యాలీ



భానుపురి/సూర్యాపేట టౌన్

సూర్యపేట మీదుగా బుల్లెట్ ట్రైన్ వేయాలని ఎన్ హెచ్ 65 రైల్వే కారిడార్ రైల్వే లైన్ వేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రం బంద్ జరిగింది ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా న్యాయవాదుల అసోసియేషన్ అధ్యక్షులు నూకల సుదర్శన్ రెడ్డి అద్వర్యంలో న్యాయవాదులు తమ కోర్టు విధుల కు హాజరు కాకుండా సూర్యాపేట జిల్లా కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ సూర్యాపేట జిల్లా కోర్టు భవన సముదాయం ముందు నుండి ప్రారంభమై పూల సెంటర్ పొట్టి శ్రీరాములు సెంటర్ 60 ఫీట్ల రోడ్డు కొత్త బస్టాండు మీదుగా బాబు జగ్జీవన్ రావ్ మహాత్మ జ్యోతిబాపూలే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తెలంగాణ సర్కిల్ నుండి కోర్టు ప్రాణాంగం దగ్గరకు చేరుకుంది ఈ సందర్భంగా సూర్యపేట జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు నూకల సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం సూర్యాపేట మీదుగా గతంలో ఇచ్చిన అలైన్మెంట్ ప్రకారం బుల్లెట్ ట్రైన్ సాధారణ రైల్వే లైన్ శంషాబాద్ నుండి ఇబ్రహీం పట్నం చౌటుప్పల్ చిట్యాల నకిరేకల్ సూర్యాపేట కోదాడ జగ్గయ్యపేట అమరావతి మద్రాస్ వరకు వేయాలని డిమాండ్ చేశారు. మీరిచ్చిన అలైన్మెంట్లో లక్షలాదిమంది ప్రజలకు వ్యాపారస్తులకు రైతులకు ఉద్యోగులకు విద్యార్థి యువకులకు సౌకర్యం ఉంటుందని రైల్వే శాఖకు కూడా ఆర్థిక లాభాలు ఉంటాయని ప్రజలందరికీ చాలా మెరుగైన రైల్వే రహదారి ఉంటుందని అన్నారు మీరిచ్చిన వాగ్దానాన్ని అమలు చేయకుంటే న్యాయ వాదుల మందరం ఐక్యంగా ఉండి రైల్వే సాధన కోసం ప్రజలందరినీ ఐక్యం చేస్తూ నిరంతరం పోరాటం చేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి తల్లమల్ల హసేన్ ఉపాధ్యక్షులు పోలబోయిన నరసయ్య సీనియర్ న్యాయవాదులు బొమ్మగాని శ్రీనివాస్ కాకి రామిరెడ్డి బాణాల విజయ్ కుమార్ సీనేపల్లి సోమేశ్వర్ దప్పు మల్లయ్య రఘు రామారావు సహాయ కార్యదర్శి పసల బాలరాజు క్రీడల కార్యదర్శి పత్తిపాక రాధా కృష్ణ మహిళా ప్రతినిధి ఊరగాయత్రి మీసాల శ్రీనివా స్ బుక్క సుజాత కాసం సరిత చంద్రకాంత్ సుంకర రవి తరుణ్ నాగార్జున ఊట్కూరి సైదులు తదితరులు పాల్గొన్నారు

## బుల్లెట్ ట్రైన్ సాధించుకొని తీరుతాం



భానుపురి /సూర్యాపేట టౌన్

అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని సూర్యాపేట జిల్లా ప్రజల చిరకాల ఆకాంక్ష సూర్యాపేటకు రైలు రావాల్సిందేనని ప్రజల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వాలు పరిష్కరించాలని సూర్యాపేట బుల్లెట్ ట్రైన్ సాధన సమితి కన్వీనర్ ఆరుట్ల జానకి రెడ్డి అన్నారు. శుక్రవారం ప్రకటించిన రీతిగా సూర్యాపేట బందు పిలుపుమేరకు ఆర్టీసీ డిపో వద్ద నిర్వహిస్తున్న ధర్నా వద్దకు పోలీసులు వచ్చి డిపో ఎదురుగా కూర్చున్న ఉద్యమకా రులను కొంతమందిని అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఆరుట్ల జానకి రెడ్డి మీడియాతో మాట్లాడుతూ, మొదటి అలైన్మెంట్ ప్రకారంగానే బుల్లెట్ ట్రైన్ రైల్వే కారిడార్ను జాతీయ రహదారి 65 కు ఆనుకొని రావాలని డిమాండ్ చేశారు. కొంతమంది రాజకీయ నాయకులు కుట్రలు బన్నీ సూర్యాపేటకు బుల్లెట్ ట్రైన్ రాకుండా చేస్తున్నారని తెలిపారు.అనంతరం కో కన్వీనర్ చలమల్ల నరసింహ మాట్లాడుతూ, ఎంతమంది ఎన్ని శక్తులు అడ్డుపడిన సూర్యాపేటకు బుల్లెట్ ట్రైన్ సాధించుకుంటామని ఇందుకోసం అన్ని వర్గాల ప్రజలు చిత్తశుద్ధితో ఉద్యమాలలో పాల్గొనాలని ప్రభుత్వాల మెడలు బంద్ చేయనా తమ న్యాయమైన డిమాండ్ను సాధించుకు నేందుకు కలిసి రావాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా సిపిఐ నాయకులు బూర వెంకటేశ్వర్లు ఇప్పటికీ 60 రోజులుగా సూర్యాపేట జిల్లా కేంద్రంలో సూర్యాపేట ప్రజల న్యాయమైన డిమాండ్తో కూడిన నిరసనలు దీక్షలను బంధువులు జరుగుతున్నప్పటికీ ప్రభుత్వాలకు ఎటువంటి కదలక లేకపోవడం స్పందన రాకపోవడం చేరకరం అన్నారు. ఎన్నో పోరాటాలు చేసుకుని తెలంగాణ రాష్ట్రం సైతం సాధించుకున్న సూర్యాపేట ప్రజలు బుల్లెట్ ట్రైన్ సాధించుకోవడానికి పెద్ద కష్టమైన పనిని కాదు చిత్తశుద్ధితో ఉండి అందరము ఐక్యతతో ఉండి ఉద్యమాలతో సాధించుకుంటామని అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని తెలిపారు. అరెస్ట్ అయిన వారిలో కమిటీ సభ్యులు వెలుగు వనిత,సట్టు నాగయ్య,సీనియర్ జర్నలిస్టు కందుకూరి యాదగిరి, ఎలుగూరి రామ్మూర్తిగౌడ్, సిహెచ్ మీనయ్య, యర్కచర్ల శోభ, తాడూరి పద్మ, పగిళ్ల రేణుక, షేక్ మాలంబి, ఎస్కే షమీమా,నాగవెల్లి విజయ

## శ్రీ వాసవి ఎన్ క్లేవ్ లో ఘనంగా కుంకుమార్చన









భానుపురి /సూర్యాపేట టౌన్

సూర్యాపేట జిల్లా కేంద్రంలోని సాయి నగర్ లో గల శ్రీ వాసవి ఎన్ క్లేవ్ లో శుక్రవారం సాయంత్రం అపార్ట్మెంట్లో ఏర్పాటు చేసిన వినాయ కుడి విగ్రహం వద్ద కుంకుమార్చన పూజలను ఘనంగా నిర్వహి ంచారు. ఈ సందర్భంగా పేద పండితులు గంగా ధర్‌శర్మ ఈ పూజలను మహిళలచే ఆధ్యాత్మి కత ఉట్టిప డేలా నిర్వహిం చారు. ఈ కార్యక్ర మంలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని కుంకు మార్చన నిర్వహించారు. అమ్మ వారిని కీర్తిస్తూ పాటలు పాడారు.

## సూర్యాపేట మీదుగా బుల్లెట్ ట్రైన్ మార్గం కల్పించాలి



భానుపురి/ సూర్యాపేట టౌన్

హైదరాబాదు నుండి సూర్యాపేట మీదుగా అమరావతికి బుల్లెట్ ట్రైన్ మార్గం కల్పించాలని తెలంగాణ రియల్ ఎస్టేట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు పంతంగి వీరస్వామి గౌడ్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో బుల్లెట్ ట్రైన్ కు మార్గం కల్పించాలని కోరుతూ సూర్యాపేట బంద్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడారు. గత నెల రోజులుగా సూర్యాపేటకు బుల్లెట్ ట్రైన్ సౌకర్యం కల్పించాలని కోరుతూ అఖిలపక్షం ఆధ్వర్యంలో నిరసనలు తెలియజేస్తు న్నప్పటికీ కేంద్రం పట్టించుకోకపోవడం దుర్మార్గమన్నారు. కేంద్ర ప్రభుత్వం తమ మొండి వైఖరిని వీడి సూర్యాపేటకు బుల్లెట్ ట్రైన్ సౌకర్యం కల్పిం చేందుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సూర్యాపేట మీదుగా ట్రైన్ సౌకర్యం కల్పిస్తే హైదరాబాద్ విజయవాడ,అమరావతి నగరాలకు మధ్యలో ఉన్న సూర్యాపేట ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందని చెప్పుకొచ్చారు. సూర్యాపేట ప్రాంతానికి బుల్లెట్ ట్రైన్ సౌకర్యం కల్పిస్తే పట్టణాభివృద్ధి తో పాటు నిరుద్యోగులకు ఉద్యోగాలు, రియల్ ఎస్టేట్ రంగం అభివృద్ధి జరుగుతుందని అన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఉన్న ప్రజా ప్రతినిధులు అందరూ పార్లమెంటులో, అసెంబ్లీలో ఈ ప్రాంత ప్రజల పక్షాన ట్రైన్ సౌకర్యం కల్పించాలని గొంతు ఎత్తాలని, అవసరమైతే రాజీనామాలు చేయాలని విజ్ఞప్తి చేశారు. అంతకుముందు జిల్లా కేంద్రం లో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట జిల్లా రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ అధ్యక్షుడు జలగం సత్యం గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి వెన్న శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి , ఖమ్మంపాటి అంజయ్య, రాష్ట్ర కార్యదర్శి అమరవాది శ్రవణ్, జిల్లా ఉపాధ్యక్షులు అయితగాని మల్లయ్య గౌడ్ జిల్లా గౌరవ అధ్యక్షులు, దేవత్ కిషన్ నాయక్, జిల్లా గౌరవ సలహాదారుడు, మాదిరెడ్డి గోపాల్ రెడ్డి, కొత్తపెల్లి వెంకన్న, బానోతు జానీ నాయక్, నిలయ, మారయ్య, పట్టేటి కిరణ్, సారంగ కోటేష్ తదితరులు పాల్గొన్నారు..

## మాడుగులపల్లిలో పెను ప్రమాదం పయనిస్తుండగా పేలిన ఎలక్ట్రికల్ స్కూటీ

భానుపురి/నల్గొండ



నల్గొండ జిల్లా మాడుగులపల్లి మండలంలోని పెను ప్రమాదం తప్పింది ప్రయా ణిస్తున్న ఎలక్ట్రికల్ స్కూటీ ఒక్కసారిగా మంటలు చెలరేగి పేలడం జరిగింది. పూర్తి వివరాల ప్రకారం మాడుగులపల్లి మండలం తోపుచర్ల గ్రామానికి చెందిన పర్సనబోయిన మధు శుక్రవారం ఎలక్ట్రికల్ స్కూటీపై ఇంటికి వెళ్తుండగా కుక్కడం సమీపంలో ఒక్కసారిగా వాహనం నుంచి మంటలు చెలరేగాయి అప్రమత్తమైన మధు స్కూటీ అపి దిగి పక్కకు వెళ్లాడు కొద్దిసేపటికి స్కూటీ ఒక్కసారిగా భారీ శబ్దంతో పేలడ జరిగింది. వెంటనే స్కూటీ నుండి భారీ మంటలు చెలరేగి వాహనం పూర్తిగా దగ్ధము పోయింది. ఎలాంటి ప్రాణా నష్టం సంభవించలేదు.

## న్యూ స్నేహ నగర్ కాలనిలో ఘనంగా గణేష్ ఉత్సవాలు



భానుపురి/సూర్యాపేట టౌన్

సూర్యాపేట కుడకుడ రోడ్ 14వ వార్డు న్యూ స్నేహ నగర్ కాలనీ నందు ఏర్పాటుచేసిన గణేష్ విగ్రహం వద్ద వార్డ్ కౌన్సిలర్ గాలి సాయికిరణ్ కావ్య దంపతుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. ఈ కార్యక్రమ ంలో ఆయన మాట్లాడుతూ కాలనీ ప్రజలు గణేష్ ఉత్సవాలను ఆనందోత్సవాలతో కలిసిమెలిసి జరుపు కోవడం, గణేష్ మండపం వద్ద పెద్ద సంఖ్యలో వార్డు మహిళలు పాల్గొనడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేశారు. వార్డు ప్రజలు ప్రతి పండుగను కూడా ఇదే ఉత్సాహంతో జరుపుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు బత్తుల రమేష్, ఈద ప్రవీణ్ , సిరివెళ్ల శబరి నాథ్, గాలి శ్రీనివాస్ రమాదేవి దంపతులు , న్యూ స్నేహ నగర్ కాలనీ అభివృద్ధి కమిటి అధ్యక్షులు పుప్పాల వీరన్న, ప్రధాన కార్యదర్శి దామెర్ల లాలయ్య, కోశాధికారి తలిశెట్టి రవి , గౌరవ అధ్యక్షులు చిరగాని యాకయ్య , వర్కింగ్ ప్రెసిడెంట్ లు మందడి శ్రీకాంత్ రెడ్డి , పర్వతపు వీరాచారి,దరావత్ రవి, శ్రీకాంత్ వర్మ తదితరులు పాల్గొన్నారు